మేర్లపాక మురళి



# అతడు ఆమెను జయించాడు

# అతడు ఆమెను జయించాడు

## మేర్లపాక మురళి

సత్యవాణి పబ్లికేషన్స్

మాచవరం, విజయవాడ – **520 004**

ATHADU AMENU JAEINCHAADU
(Serialised 'Swathi' Weekly)
By
MERLAPAKA MURALI

Published by:
SATYA VANI PUBLICATIONS
Machavaram, Vijayawada-520004
Phone: 0866-2438659

Edition:
2009

Cover Design:
N.V.Ramana

Printers:
RAMANA OFFSET PRINTERS
Vijayawada-3

This book is digitized and brought to you by KINIGE

© Author

© Merlapaka Murali

This digital book is published by -

కినిగె డిజిటల్ టెక్నాలజీస్ ప్రయివేట్ లిమిటెడ్.

సర్వ హక్కులూ రక్షించబడ్డాయి.

All rights reserved.

No part of this publication may be reproduced, stored in a retrieval system or transmitted in any form or by any means electronic, mechanical, photocopying, recording or otherwise, without the prior written permission of the author. Violators risk criminal prosecution, imprisonment and or severe penalties.

## అంకితం

స్వాతి ఎడిటర్ శ్రీ బలరామ్‌గారికి

సార్!

మీలా ఆత్మీయతను అంటుగట్టినట్లు

మాట్లాడడం – ఆత్మను ఆవిష్కరిస్తున్నట్లు

చూడడం – మీలా మనుషుల మీద

గొప్ప ప్రేమున్న ఏ కొద్దిమందికో

సాధ్యపడుతుందేమోగానీ

మీలా మనసంతా కనపడేటట్లు నవ్వడం

మాత్రం అసాధ్యమని మిమ్మల్ని

తెలిసిన వాళ్ళందరికీ తెలుసు.

తెలియని వాళ్ళకి చెప్పే ప్రయత్నమే

ఈ అంకితం–

**-మేర్లపాక మురళి**

# అతడు ఆమెను జయించాడు

అది ఇల్లంటే కాయకష్టం చేసుకునే వాడెవడయినా నమ్మడు. అందులోని అధునాతన అలంకరణ సామగ్రికి అయిన ఖర్చులు బిల్లులతోసహా ఇచ్చినా ఏ మధ్య తరగతి వాడెవడైనా ఔరా అని ఆశ్చర్యంతో బిగదీసుకోకుండా పోడు. అందులోని ఇంపోర్టెడ్ కార్లూ, కళ్ళు చెదిరే పెయింటింగ్‌లూ, స్విమ్మింగ్‌పూల్ వగైరా చూసిన ఏ రిచ్ మేనైనా తను ఎప్పటికీ ఈ స్థాయికి అందుకుంటాననుకోడు.

అయిదెకరాల విశాలమైన స్థలంలో ఆ భవనం సిమెంటుకు బదులు పాలకోవాను వాడినట్టు నున్నగా, తెల్లగా మెరిసి పోతూంటుంది. అది కృష్ణప్రసాద్ రాయలుది. ఆయన పేరు చెబితే రాష్ట్రప్రజలలో ఎలభైశాతంమంది తెలీదని అనరు. ఆయన ఎటువంటివాడో చెప్పలేమని ఆయన నియోజకవర్గంలో తొంభైశాతంమంది అనరు.

ఆయనంటే ఎంత టెర్రరో, ఎంత వణుకో తెలియదని ఆ టౌన్‌లో నూటికి నూరుశాతంమంది అనరు. ఆయన ఆవూరికి రాజు. రాజకుటుంబానికి చెందిన వ్యక్తి. విజయనగరం రాజులకు చెందిన కృష్ణదేవరాయలు వంశానికి చెందినవారు. ఇప్పటికీ ఆ టౌనుకు కిలోమీటరు దూరంలో ఆనాటి కాలానికి చెందిన కోట వుంది.

దీనిని పదహారవ శతాబ్దంలో నిర్మించారంటారు. తుళువంశ పాలన క్రీస్తుశకం పదహారవ శతాబ్దంలో తుళువ వంశానికి చెందిన వీరనరసింహాతో

ప్రారంభమైంది. ఈయన తమ్ముడు శ్రీకృష్ణదేవరాయలు. వీరనరసింహ మరణంతో తన ముగ్గురు తమ్ముళ్ళను ఇక్కడున్న కోటలో బంధించినట్టు చెబుతారు. ఆ తర్వాత ఆయన విజయనగర రాజ్యానికి రాజయ్యాడు. ఇక్కడ ఏ రాజూ నివాసముండలేదు. అయితే రాచకుంటుంబాలు తిరుమలకు వచ్చి దేవుడ్ని దర్శించుకునే సమయంలో ఈ కోటలోనే గడిపేవారట.

ఇది విడిది కేంద్రంగా వుండేదట. ఈ విధంగా అప్పట్లో ఈ కోట ప్రసిద్ధి. ఆ తరువాత కృష్ణ ప్రసాద్ ముత్తాతలు దీన్ని సామంత రాజులుగా పరిపాలన సాగించారు.

ఇక్కడ ఓ రాజమందిరం, ఓ రాణీమహల్, పుష్కరిణి, దేవాలయం వున్నాయి. ఆనాటి రాయల వంశానికి చెందినవాడే కృష్ణప్రసాద్ రాయలు. కాలక్రమంలో రాజ్యాలు అంతరించిపోయినా ఆ వంశం మాత్రం పోలేదు. పాతదైపోవడంతో కృష్ణప్రసాద్ రాయలవంశం వారే ఆ కోటను వదిలిపెట్టేశారు.

ఇప్పుడు దాని ఆలనాపాలనా అంతా ఆర్కియలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా చూస్తుంది. కృష్ణప్రసాద్ రాయలు ప్రస్తుతం ఆ నియోజక వర్గానికి ఎమ్.ఎల్.ఎ. చాలా యాక్టివ్‌గా వుంటాడు. రాజ్యం వీరభోజ్యం అన్నదాన్ని నూటికి నూరు పాళ్ళూ నమ్ముతాడు.

ఇతని మాటల్ని, చొరవను, ధైర్యాన్నీ చూసి ముఖ్యమంత్రి ముచ్చటపడి హోమ్‌మంత్రిగా నియమించాడు. మంత్రివర్గంలో అగ్గిపిడుగు అన్న బిరుదు తెచ్చుకున్నాడు. ఇతని వంశస్తులు కోటను వదిలేసినా ఆ చుట్టుపక్కల వారికి భూములున్నాయి.

బెంగుళూరు, హైదరాబాద్‌లలో విలువైన ఆస్తులున్నాయి. ఇప్పుడు స్వంత ఇంట్లో వున్నా అక్కడా పూర్వరాచరికపు ఆచారాలే కొనసాగుతున్నాయి. భద్రతరీత్యా ఇది అవసరం గనుక పద్ధతులన్నీ చాలా కఠినంగా, స్ట్రిక్ట్ గానూ వుంటాయి.

అప్పుడు సరిగ్గా ఉదయం పదిగంటలయింది. ఆ ఇంటి సొగసును చూస్తూ వచ్చిన వాళ్ళంతా అదో మైమరుపులో వుంటే, కృష్ణప్రసాద్ అప్పుడే తన పర్సనల్ రూమ్‌లోంచి హాల్లోకి దిగాడు. ఆ ఇల్లు బయటికి ఎంత అధునాతంగా వుంటుందో, లోపల అంత పురాతన పద్ధతుల్లో వుంటుంది. మెయిన్ గేటు దాటగానే సమావేశ మందిరం వుంటుంది.

ఇప్పుడక్కడ కృష్ణప్రసాద్ పర్సనల్ సెక్రటరీ గంగరాజు కాచుకుని వున్నాడు. ఆరోజు డ్యూటీకి రావడం కాస్త ఆలస్యమైంది. దాంతో వణుకు మొదలైంది. ఓ పదినిముషాల తరువాత కృష్ణప్రసాద్ రాయలు అక్కడికొచ్చాడు.

"గుడ్ మార్నింగ్ సర్" గంగరాజు ఎంతో వినయంతో, భయంతో చెప్పాడు.

"వాళ్ళు వచ్చారా?" కృష్ణప్రసాద్ కరకరలాడే కంఠంతో గంభీరంగా అడిగాడు. ఆయన వాచకంలో, రూపంలో, ఆ రాచరిక దర్పం ప్రస్ఫుటంగా కనిపిస్తూ వుంటుంది.

"వచ్చారు సార్" అని చెప్పాడు గంగరాజు.

ఇద్దరూ కలిసి ఇంటిముందు గేటు దగ్గర కట్టిన విజిటర్స్ గదిలోకి వచ్చారు. అది ప్రత్యేకంగా వుంటుంది. అప్పటికే అక్కడికి వచ్చిన వాళ్ళనంతా సెక్యూరిటీ అధికారులు క్షుణ్ణంగా తనిఖీ చేశారు.

అక్కడ సెక్యూరిటీ చాలా స్ట్రిక్ట్‌గా వుంటుంది. రాష్ట్రంలో నెంబర్ టూ పొజిషన్‌లో వున్న వ్యక్తి హోంమంత్రి కూడా కావడంతో తీవ్రవాదుల బెడద కూడా బాగానే వుంది.

దాంతో సెక్యూరిటీకి తెలియకుండా చిన్న పురుగు కూడా లోపలికి ప్రవేశించదు. విజిటర్స్ గది దగ్గరికి నడిచేలోపునే ఇప్పుడ పరిష్కరించాల్సిన విషయం గురించి గంగరాజు వివరించాడు. "ఇద్దరూ మన పార్టీవాళ్ళే. ఇద్దరూ మండలాధ్యక్షుడి పదవి కావాలంటున్నారు. అదీ సమస్య" కృష్ణప్రసాద్ విన్నాడు తప్ప మాట్లాడలేదు.

ఆయన విజిటర్స్ గదిలోకి ప్రవేశించేసరికి అందరూ లేచి నిలబడ్డారు. ఆయన కూర్చున్న తర్వాత అందరూ భయం భయంగా కుర్చీల్లో ఒదిగి కూర్చున్నారు.

"ఏమిటి సమస్య?" అని ఆయన మొదట మండలాధ్యక్ష పదవిని ఆశిస్తున్న కేశవరెడ్డిని అడిగాడు.

కేశవరెడ్డి పైకిలేచి తన వాదన వినిపించాడు.

రెండో ఆస్పిరెంట్ ఆదినారాయణ తను ఎందుకు మండలాధ్యక్షుడు కావాలో వివరంగా చెప్పాడు.

అంతా విన్నాక కృష్ణప్రసాద్ "మా ఇంట్లో పూర్వం మా తాతగార్లు వాడిన కత్తులున్నాయి. వాటిలో చెరొకటి మీ ఇద్దరికీ ఇస్తాను. ద్వంద్వ యుద్ధమన్నమాట. ఎవరు గెలిస్తే వాళ్ళకి మండలాధ్యక్ష పదవి" అని అన్నాడు.

దానికి అందరూ నవ్వారు. చివరనున్న వాళ్ళు ఏమీ వినపడక పోయినా నవ్వుతున్నట్టు ముఖం పెట్టారు.

అంతా అయ్యాక "బలమున్నవాడిదే రాజ్యం. మీ ఇద్దరికీ రెండు రోజులు టైమిస్తున్నాను. మెజారిటీ సభ్యుల్ని ఎవరు తెచ్చుకుంటారో వాళ్ళకే ఛాన్స్" అని పైకి లేచాడు.

మిగిలినవాళ్ళంతా తమ పర్సనల్ ప్రాబ్లమ్స్ గురించి చెప్పుకున్నారు. కొందరు గ్రామ సమస్యల గురించి వినతిపత్రాలు ఇచ్చారు.

అంతా అయ్యాక తిరిగి ఆయన ఇంట్లోకి వచ్చి హాల్లో కూర్చున్నారు. చేయాల్సిన పనుల గురించి గంగరాజుతో మాట్లాడుతూ వుంటే రాణీవాసం నుంచి మాలతి వచ్చింది.

రాణీవాసమంటే సెపరేట్‌గా ఏం వుండదు. హాల్లోంచి కుడివైపుకి మెట్లుంటాయి. ఆవెక్కితే ఓ పెద్ద వింగ్ వుంటుంది. అదే రాణీవాసమంటే.

రాణీవాసంలోకి రావాలంటే కృష్ణప్రసాద్‌కి తప్ప మరెవరికైనా పర్మిషన్ వుండాలి.

రాణీవాసంలో రెండు హాళ్ళు, ఎనిమిది రూమ్‌లూ వున్నాయి. ఇన్ని వున్నా ఇందులో వుండేది కృష్ణప్రసాద్ చెల్లెలు వసంతసేన ఒక్కతే.

కృష్ణప్రసాద్‌కి ముప్పై ఎనిమిది సంవత్సరాలు వుంటాయి. రెండు సంవత్సరాల క్రితం కార్వేటి నగరం జమీందారు వంశానికి చెందిన తిలోత్తమను పెళ్ళి చేసుకున్నాడు. ఆమెకు అతనికి ఉన్నంత వయసు వుండదు. సుమారు ఇరవై సంవత్సరాలు వుంటాయి.

భార్యాభర్తలిద్దరూ ఆ ఇంట్లో ఎడమవైపున వున్న రాజమందిరంలో వుంటారు. అందరికీ కలిపి కామన్ కిచెన్ కింద పోర్షన్‌లో వుంటుంది.

మాలతి ఒక పక్కన ఎంతో వినయంగా చేతులు కట్టుకుని నిల్చుంది. ఆమె వసంతసేనకు పర్సనల్ పనిమనిషి.

ఏమిటన్నట్టు చూశారు కృష్ణప్రసాద్.

"అమ్మాయిగారికి లైట్‌గా జ్వరముంది. కాబట్టి ఒకసారి డాక్టర్‌గారికి చూపించాలి" మాలతి చెప్పింది ఆందోళనతో.

"అట్లానే... జ్వరం మరీ ఎక్కువగా ఏంలేదుగా" అని ఆదుర్దాగా అడిగాడు కృష్ణప్రసాద్.

"లేదండి" అని చెప్పింది మాలతి.

"సరేలే... నువ్వెళ్ళు. మరో పదినిముషాల్లో డాక్టర్‌ని పంపిస్తాను" అని చెప్పాడు కృష్ణప్రసాద్.

మాలతి మెట్లెక్కి రాణీవాసంలోకి వెళ్ళింది.

కృష్ణప్రసాద్ కుటుంబ సభ్యుల మీద కూడా అటాక్ లేదా కిడ్నాప్ జరిగే అవకాశాలున్నందువల్ల వీలయినంత వరకు వాళ్ళను బహిరంగపరచ లేదు. ముఖ్యంగా ఆ ఇంటి ఆడబడుచు అయిన వసంతసేనను.

అసలు ఆమె ఎలా వుంటుందో ఆ టౌన్లో ఎవరికీ తెలియదు. చూసినవారు కూడా ఎవరూ లేరు.

కృష్ణప్రసాద్‌కి ఒక చెల్లెలు వుందన్న విషయం మాత్రం జనానికి తెలుసు. ఇక ఆయన భార్య తిలోత్తమను గూర్చి కూడా అంతే. ఆమె ఫోటోను పెళ్ళిరోజున పత్రికలు ప్రచురించాయి. రాజుల ఆచారం మేరకు ఆమె పెళ్ళికూతురి డ్రెస్‌లో ముఖానికి ముసుగు కప్పుకుంది. ఆ ముసుగు ట్రాన్స్‌పరెంట్‌గా వున్నా ముఖం సరిగా పోల్చుకోలేనంతగా ఉంది. దాంతో ఆమె ఎలా వుంటుందో ఎవరికీ తెలీదు.

వసంతసేనకు పెళ్ళికాలేదు గనుక ఆ మాత్రం ఫోటో అయినా చూడలేకపోయారు ఆ ఊరివారు.

"డాక్టర్" మాలతి వెళ్ళిపోయిన తరువాత కృష్ణప్రసాద్ గంగరాజుతో అన్నాడు. ఆయన పరుగు పరుగున ఆ భవనం తాలూకు సిబ్బంది వున్న గదివైపు నడిచాడు.

మరో పదినిముషాలకు వెంకటరమణ అనే డాక్టర్‌కి కబురెళ్ళింది. ప్రస్తుతం ఆయన వాళ్ళ ఫ్యామిలీ డాక్టర్. అంతకు ముందున్న కొండలరావు ఈ మధ్య చనిపోయాడు.

వెంకట్రమణకు నలభై ఏళ్ళుంటాయి.

కబురు రావడంతోనే వెంటనే కారులో బయల్దేరాడు.

ఇంతకుముందు ఓసారి వెళ్ళాడు. అప్పుడు కూడా వసంతసేనకే కంప్లయింట్. ఇప్పుడు రావడం ఇది రెండోసారి. మొదటిసారి వసంతసేనకి ట్రీట్‌మెంట్ ఇచ్చి వచ్చాక క్లినిక్‌లోని నర్సులంతా చుట్టుముట్టారు.

"సార్! యువరాణిని చూశారా? ఎలా వుంది సార్ వసంతసేన?" అని ఊపిరి సలపకుండా ప్రశ్నలు వేశారు.

"అసలు ఎలా వుంటుందో తెలిస్తే గదా– మీకు చెప్పడానికి" అని వెంకట్రమణ పెదవి విరిచాడు.

"ఏమైంది సార్?" అంటే మొత్తం జరిగినదంతా వివరించాడాయన. రాణీవాసంలోకి మగవాళ్ళు ఎవరినీ అనుమతించరు. ఎప్పుడైనా విధిలేని పరిస్థితుల్లో మగవాళ్ళు అక్కడికి వెళ్ళవలసి వస్తే కళ్లగంతలు కడతారు.

అట్లానే వెంకట్రమణకు గంతలు కట్టారు.

ఆయన ట్రీట్‌మెంట్ ఇచ్చి తిరిగి హాల్లోకి వచ్చిన తరువాత గంతలు విప్పేస్తారు. ఇందుకోసమే ప్రత్యేకంగా స్త్రీలు వున్నారు. 'సార్! ఎట్లా అయినా సరే ఆమె ఎలా వుంటుందో ఒకసారి చూసి రండి సార్ ప్లీజ్' అని నర్సులు అడిగిన విషయం గుర్తుకొచ్చింది ఆయనకి.

వెంకట్రమణ వెళ్ళాడు. హాల్లో వున్న ఇద్దరు స్త్రీలలో ఒకామె వచ్చి కళ్లకు గంతలు కట్టింది. అంతకుముందు సెక్యూరిటీ వాళ్ళు అతడికి క్షుణ్ణంగా సోదా చేసి వదిలారు.

కళ్ళకు గంతలు కట్టాక పైకి తీసుకెళ్ళారు. గుమ్మం దగ్గిర వదిలి వెళ్ళిపోయారు గదిలోకి వచ్చాడు. వసంతసేన వచ్చింది. ధర్మామీటరు నాలుక కింద పెట్టుకొమ్మని ఇచ్చాడు. రీడింగ్ మాలతి చెప్పింది "తొంభై తొమ్మిది"

వెంకట్రమణ ప్రిస్క్రిప్షన్ రాసివ్వబోతుంటే మాలతి లోపల ఎవరో పిలిస్తే లోపలికెళ్లింది. కళ్ళకు గంతలు కట్టినవాళ్ళు బయటే వున్నారు.

అప్పుడొచ్చింది ఆయనకు ఓ ఐడియా. ఇదే మంచి సమయం. ఒక్కసారి గంతలు తెరిచి వసంతసేనను చూస్తే మొట్ట మొదట ఈ టౌన్‌లో ఆమెను చూసిన వ్యక్తి తనే అవుతాడు. ఆమె ఎలా వుందో చెబుతుంటే నర్సులంతా ముక్కుమీద వేలేసుకుని వింటుంటారు.

ఆ విధంగా చూడడం హీరోయిజం అని అనుకున్న ఆ డాక్టర్ మెల్లగా తన కళ్ళకు కట్టిన గంతలు కిందకు లాక్కున్నాడు.

కానీ అతని అంచనా తప్పయ్యింది.

వసంతసేన లేచి తన గది గదిలోకి వెళ్ళడానికి అటు తిరగడం, అప్పుడే కృష్ణప్రసాద్ వెనకనున్న దారిలోంచి అక్కడికి రావడం రెండూ ఒకేసారి జరిగాయి. డాక్టర్ అట్లా గంతలు దించుకుని చూస్తూనే వున్నాడు.

ఇది అంతా ఏమీ తెలియని వసంతసేన మామూలుగా తన గదిలోకి వెళ్లిపోయింది.

కృష్ణప్రసాద్‌కి డాక్టర్ వెంకట్రమణ ఆ విధంగా గంతలు కిందకు లాక్కోవడంలో వున్న ఉద్దేశ్యం స్పష్టంగా అర్థమయింది

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=1562**

* * *